పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

## చిన్నారిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి -వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగము రీజనల్ కోఆర్డినేటర్ సన్నాళ్ల సాయిరాం రెడ్డి



**పెన్ పవర్, నంద్యాల, జులై 11:**నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఐదవ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల వాసంతి ని ముగ్గురు మైనర్ విద్యార్థులు గత ఆదివారం మాయమాటలు చెప్పి ఊరి బయటకు తీసుకువెళ్లి అత్యాచారం చేసి మృతదేహాన్ని ఎత్తిపోతల కాలువలో పడి వేశారని తీవ్రంగా పరిగణించి నిందితులను కఠినంగా శిక్షించాలి మరియు ఆ కుటుంబానికి న్యాయం చేయాలి అని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నాము భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నియంతించాలి అని డిమాండ్ చేస్తున్నాము. న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు అని చెబుతూ. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శీలం సంపత్, చాంద్ పాల్గొన్నారు.

## చిన్నారి వాసంతిని అత్యాచారం చేసి , హత్యచేసిన ఆ ముగ్గును నిందితులను ఎన్ కౌంటర్ చేయాలని విద్యార్థినీలు డిమాండ్







**పెన్ పవర్, పగిడ్యాల, జులై 11:**నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో 5వ తరగతి చదువుతున్న 8 సం"రాల వాసంతిని అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ విద్యార్థులు గత ఆదివారం రోజున మాయ మాటలతో వాసంతిని ఊరి బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేసి, హత్య చేసి మల్యాల ఎత్తిపోతల కాలువలో మృతదేహాన్ని పడవేసిన సంఘటనతో గురువారం నాడు పాణ్యం మండల కేంద్రంలో ఆర్వీఎఫ్ , ఎ.ఐ.ఎఫ్.బి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనల నిర్వహించారు. అభం శుభం తెలియని చిన్నారి వాసంతిని అత్యాచారం చేసి హత్య చేయడం పట్ల పాణ్యం లోని డా.బిఆర్.అంబేడ్కర్ విగ్రహం ఎదుట జూనియర్ కాలేజీ విద్యార్థినిలు , నేతలు నిరసన ధర్నా నిర్వహించారు వాసంతిని అత్యాచారం చేసి , హత్యచేసిన ఆ ముగ్గును నిందితులను ఎన్ కౌంటర్ చేయాలని విద్యార్థినీలు గర్జించారు.

ఈ సందర్భంగా ఆర్వీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ , ఎ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం వెంకటాద్రి , బత్తిని ప్రతాప్ , ఆర్వీఎఫ్ పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణ నాయక్ తదితరులు మాట్లాడారు.

## శిక్షణ పొందిన ఏనుగులతో అడవి ఏనుగుల కట్టడి

ఏనుగుల దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

కర్ణాటక నుంచి ఐదు శిక్షణ పొందిన ఏనుగులను పలమనేరుకు తెచ్చేందుకు కార్యాచరణ

రూ.18 కోట్లతో ఏనుగుల దాడులు నివారణతో పాటు టూరిజం హబ్ ఏర్పాటుకు త్వరలో ప్రతిపాదనలు

ఎమ్మెల్యే చేతుల మీదుగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఎలిఫెంట్ డ్రైవ్ వాహనం ప్రారంభం

ఏనుగుల దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబీకులకు రూ.5లక్షల చెక్కు పంపిణి





**పలమనేరు జూలై 11,(పెన్ పవర్):**కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి అడవి ఏనుగులను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకునే ఆలోచన చేస్తున్నట్లు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు.పలమనేరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం ఏనుగుల దాడులను కట్టడి చేసేందుకు అటవీశాఖ ఏర్పాటు చేసిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఎలిఫెంట్ డ్రైవ్ వాహనాన్ని డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ చైతన్య కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా పెద్దపంజాణి మండలం పెదకాప్పల్లి పంచాయతీ జిట్టంవారిపల్లికి చెందిన గంగయ్య ఏనుగుల దాడిలో గతంలో మృతి చెందగా ఆయన భార్య మునిలక్ష్మమ్మకు రూ. 5లక్షల నష్టపరిహారపు చెక్కును ఆయన చేతుల మీదుగా అందించారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ..

పలమనేరు నియోజకవర్గంలో ఏనుగుల వల్ల తీవ్రమైన నష్టం జరుగుతూ ఉందన్నారు.గతం నుంచి ఏనుగుల దాడులను అరికట్టెందుకు ప్రభుత్వం గానీ అధికారులు గానీ రకరకాల విధానాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు.అయినా ఏనుగులను పూర్తిగా కట్టడి చేసే వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు.

ఏనుగుల దాడులతో గ్రామాల్లో వ్యవసాయం చేసుకొనే రైతులకు పంట,బోర్లతో పాటు ప్రాణనష్టం అధికంగా పలమనేరు నియోజకవర్గంలోనే జరుగుతూ ఉందన్నారు.

ఇది వరకే ట్రెంచ్ లు కొట్టడం,సోలార్ ఫెన్సింగ్ వేశాం, ఇప్పుడు హ్యాంగింగ్ ఫెన్సింగ్ కూడా కొంత వరకు ఏర్పాటు చేయడంజరిగిందని,వీటివల్ల పూర్తిగా కట్టడి అయ్యే పరిస్థితులు కనబడడం లేదని పేర్కొన్నారు.అందుకు ఫారెస్ట్ అధికారులు ఒక పరిష్కారాన్ని ఆలోచించారని వివరించారు.

కర్ణాటక నుంచి శిక్షణ పొందిన ఏనుగులను తీసుకొచ్చి ఇక్కడున్న అడవి ఏనుగులను వాటి ద్వారా కంట్రోల్ చేస్తే కొంతవరకు పంట నష్టం జరగకుండా కాపాడవచ్చని డి.ఎఫ్.వో తెలిపారన్నారు.

మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి ఆ శిక్షణ పొందిన ఏనుగులను పలమనేరు నియోజకవర్గానికి తెచ్చుకోగలిగితే ఈప్రాంతం హైవేలో ఉండడం వల్ల ఓవైపు టూరిజం అభివృద్ధి చెందుతుందని, మరోవైపు రైతుల పంటలకు నష్టం కలగకుండా నివారించేందుకే అవకాశం ఉంటుందన్నారు.

ఆ విధంగా చేసేందుకు త్వరలోనే ఓకార్యాచరణ తీసుకువస్తామని స్పష్టం చేశారు.ఎక్స్ప్రెస్ హైవే కొరకు ఫారెస్ట్ ల్యాండ్ నుంచి సుమారు 65 హెక్టర్లు రోడ్డు ఏర్పాటుకు ఇవ్వడం మూలంగా రూ.18 కోట్ల దాకా పరిహారం సంబంధిత శాఖకు అందిందని,ఆమొత్తాన్ని ఈ పలమనేరు నియోజకవర్గంలోనే వాడుకో గలిగితే రెండు రకాల లాభం అటు రైతులకు ఇటు టూరిజం ఏర్పాటుకు ఉపయోగపడుతుందని అధికారులు మంచి ఆలోచన చెప్పడం జరిగిందని తెలిపారు.

దీన్ని పూర్తి స్థాయిలో తెచ్చేందుకు ముఖ్య మంత్రి దృష్టికి మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానన్నారు.

వీటివల్ల ఏనుగుల దాడులతో ప్రాణ,ఆస్తి నష్టాలను జరగకుండా అరికట్టవచ్చని భావిస్తున్నానని ఆశభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శివన్నతో పాటు ఎఫ్.బి.ఓ, ఎస్.ఎఫ్.వోలు మరియు సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీనాయకులు ఆర్.వి.బాలాజీ, ఆర్.బి.సి.కుట్టి, గిరిబాబు,నాగరాజు, సుబ్రహ్మణ్యం గౌడు,ఖాజా,చాంద్ భాష,హనీఫ్,గంగవరం మండలపార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తే ఎందుకంత కడుపు మంట...

- ఉచిత ఇసుక ద్వారా పేదలకు
- మంచి చేస్తే దుష్ప్రచారం చేస్తారా..
- వైసీపీ నేతలు ఇకనైనా నిజాలు మాట్లాడటం నేర్చుకోవాలి
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.




**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 11.**కుటమి పాలనలో సరికొత్త చరిత్ర లిఖించేలా నెలలోనే ఇచ్చిన హామీలు అమలు చేసేలా అడుగుల పడడం చూసి జీర్ణించుకోని వైకాపా అబద్ధాలు, అసత్యాన్ని, సోషియల్ మీడియా, తమ కర పత్రిక ద్వారా విషం చిమ్ముతొందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న కడుపుమంటతో నీలి మీడియాతో విషప్రచారం చేయిస్తూ.. ఉచిత ఇసుక పంపిణీపై తప్పుడు రాతలు రాయిస్తూ ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గురువారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో కుదేలైన నిర్మాణ రంగానికి పునరుజ్జీవం కల్పించడానికి, లక్షలమంది కార్మికులు తిరిగి ఉపాధి పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత ఇసుక విధానాన్ని తీసుకు వచ్చారన్నారు. ప్రభుత్వం గుర్తించిన స్టాక్ యార్డ్ లలో ఉన్న ఇసుకను ఉచితంగా తీసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న అసూయతో వైసీపీ నేతలు రగిలిపోతున్నారన్నారు.

గడిచిన ఐదేళ్లలో వైసీపీ నేతలు సహజవనరులను దోచేసి ఇప్పుడు నంగి నాచి మాటలు మాట్లాడుతున్నారన్నారు.. అనధికారికంగా రెండింతల ధరలకు చెన్నై, బెంగుళూరు, హైదరాబాదు వంటి మహనగరాలకు తరలించి విక్రయించి దండుకున్నారని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఉచితంగా ఇసుక అందుబాటులో ఉందని లోడింగ్, రవాణా ఛార్జీలను మాత్రమే వసూలు చేస్తూ ప్రజలకు ఇసుకను అందిస్తుంటే వైసీపీ నేతలకు కడుపుమంట ఎందుకని బొజ్జల ధ్వజమెత్తారు.

### ఉచితం పై విషం కక్కుతున్నారు

లక్షల మందికి మేలు జరుగుతుంటే వైసీపీ నేతలకు ఎందుకు కడుపుమంట? ఉచిత ఇసుకపై ఎందుకు విషం కక్కుతున్నారు? వైసీపీ నాయకుడు కొడాలి నాని వెళ్లి ఉచిత ఇసుక విధానాన్ని పరిశీలించి అంతా సక్రమంగానే ఉందని మౌనంగా తిరిగొచ్చాడు. ఉచిత ఇసుకతో దాదాపు 125 వృత్తుల వారు బతికేందుకు చంద్రబాబు అవకాశం కల్పిస్తే వైసీపీ, నీలిమీడియా విషప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన నెల లోనే ఒక్కొక్క హామీని అమలుచేస్తూ.. ప్రజల్లోకి వెళుతున్న కుటమి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతల స్వార్థం, ధనదాహానికి నిర్మాణ రంగం కుదేలైంది. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించే నిర్మాణరంగాన్ని ఇబ్బందుల పాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50లక్షల మంది భవ నిర్మాణ కార్మికులు విపరీతమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయేలా చేశారు. కొత్త ఇసుక పాలసీతో భవనిర్మాణ కార్మికులను జగన్ రోడ్డు పాలు చేశారని విమర్శించారు.

ప్రజాపాలనను విమర్శిస్తే వైకాపా చరిత్ర ముగిసిన అధ్యాయమే అవుతుంది రాష్ట్రంలో.

వైసీపీ ప్రభుత్వం కనికరం లేకుండా నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. వైసీపీకి ప్రతిపక్ష హెరిదా కూడా ఇవ్వలేదంటే జగన్రెడ్డిని ఎంత కసితో ప్రజలు ఓడించారో ఆ పార్టీ నేతలకు అర్థం కావడం లేదా? వైసీపీని రాష్ట్రం నుండి తరమికొట్టడానికి తిరుగులేని తీర్పు ఇచ్చినా వైసీపీ నేతలకు సిగ్గు, బుద్ధి రావడంలేదు. నీలిబుద్ధి, వక్రబుద్ధి ఇంకా మారకుంటే వైసీపీ నేతలను ఆ దేవుడు కూడా బాగుచేయలేడని హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానం ఒక పవిత్ర కార్యక్రమం, లక్షల మందికి మేలు చేసే కార్యక్రమం పై విషప్రచారం చేస్తారా? మీకు అసలు బుద్ధి ఉందా? ఇకనైనా మారండి ప్రజల తరుపున మాట్లాడటం నేర్చుకోండి. సోషల్ మీడియా పేటిఎం బ్యాచ్ ఉందని, నీలి మీడియా పత్రిక ఉందని ఒక అసత్యాన్ని పదే పదే చెప్పడం ద్వారా దాన్ని నిజం చేద్దామనే భ్రమలో ఉన్నారు. మీ అబద్ధాలను ప్రజలు తిప్పి కొట్టి చంద్రబాబుకు పట్టం కట్టారు అయినా మీరు మారలేదు. నిజాలను మరుగు పరచాలనో, సత్యాన్ని సమాధి చేయాలని ప్రయత్నం చేస్తే ఆ సత్యమే మిమల్ని, మీ పార్టీని దహిస్తుంది. కచ్చితంగా వైసీపీ అనేది ఒక గత చరిత్రగా మిగిలిపోతుంది. వైసీపీ భవిష్యత్ లేని పార్టీ. వైసీపీ నేతలు ఇకనైనా నిజాలు మాట్లాడ టం నేర్చుకోవాలి. ప్రభుత్వంపై విషం చిమ్మడం మానుకోవాలి. చంద్రబాబు లాంటి బలమైన నాయకత్వం ఏపీకి అవసరమని నమ్మి ప్రజలందరు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ సహకారం, బీజేపీ బలంతో ఎన్డీఏ కూటమికి అఖండ మెజార్టీ వచ్చింది. ప్రజలందరి మేలుకోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికోసం కూటమి ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకోంటుంది. భవిష్యత్లో మరన్ని అద్భుతాలు జరగబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ దశదిశ మార్చే శక్తి, యుక్తి చంద్రబాబుకు ఉంది. ప్రజానీకం కోసం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసు కునే ప్రతి నిర్ణయాని స్వాగతించి బలపర్చాలని ప్రజలకు బొజ్జల విజ్ఞప్తి చేశారు.

## సార్వత్రిక ఎన్నికలకు కోసం వచ్చిన ఈవియం లలో పనిచేయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను బెంగళూరుకు తరలింపు



- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**పెన్ పవర్, నంద్యాల, జులై 11:**సార్వత్రిక ఎన్నికలకు కోసం వచ్చిన ఈ వి యం లలో పనిచేయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను బెంగళూరుకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు . గురువారం టెక్కే మార్కెట్ యార్డ్ లో భద్రపరిచిన ఈవీఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పనిచేయని ఈవీఎంలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ, ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున రియాజ్ భాష, బిజెపి తరపున కె. చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి తరపున శివరాం రెడ్డి, వైసిపి తరపున సాయిరాం రెడ్డి, సిపిఎం తరపున నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బెంగళూరు బెల్ కంపెనీ నుండి వచ్చిన ఈవీఎంలలో పనిచేయని ఈవీఎంలను బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సాంకేతిక లోప కారణంగా పనిచేయని ఈవీఎంలు, రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు, ట్రైనింగ్లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, మాక్ పోల్ డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, కమీషనింగ్ లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, ఫస్ట్ లెవెల్ చెక్ లో పనిచేయని బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ లు మొత్తం కలిపి 435 ఈవీఎంలను గుర్తించామని వీటన్నింటినీ స్కాన్ చేసి ఈనెల 22 న బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలును నిర్వహించిన -తెదేపా నాయకులు.





**పెన్‌పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 11:**శ్రీకాళహస్తి పట్టణంలోని గురువారం నాడు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి అయినటువంటి బొజ్జల బృందమ్మకు తెదేపా నాయకులు తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య,వళ్లు హరిబాబు(గంగలపూడి)గాండ్ల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు,తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ వంకాయుల సిద్ధులయ్య ఆధ్వర్యంలో ఊరందూరు గ్రామంలో మాతృమూర్తి బొజ్జల బృందమ్మకు గారి 72 వ జన్మదినం సందర్భంగా వారి స్వగృహం నందు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగినది.తదనంతరం పట్టణంలోని సన్నిధి వీధిలో ఉన్న అంబిలి స్వామి ఆలయంలో శాసనసభ్యులు సతీమణి బొజ్జల రిషితా రెడ్డి విశిష్ట ముఖ్యఅతిథిగా పాల్గొని దేవాలయంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరదాచారి, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,కంఠా రమేష్, రామచంద్రయ్య,నాగమల్లి దుర్గా ప్రసాద్,భీమాల ముని కృష్ణ,వజ్రం కిషోర్,కొలత్తూరు కుమార్,గణేష్,ప్రకాష్,బాల కృష్ణ,నింద్ర సుధాకర్,మాధవ్, సంజాకుల మురళి,శివా రెడ్డి వాసు రెడ్డి,చిన్న పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ,అనితమ్మ,కుమారి ఏర్పేడు మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు....



## ప్రపంచ జనాభాను తేల్చడానికి ఎవరినీ వదలకుండా లెక్కించండి






**పలమనేరు జూలై 11,(పెన్ పవర్):**ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎవరినీ వదలకండి అందరినీ లెక్కించండి అనే నినాదంతో నియోజకవర్గ పరిధిలోని గంగవరం మరియు పత్తికొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలలో వైద్యులు శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డిలు గురువారం సిబ్బంది అందరిచే ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారు. ఎక్కువ జనాభా వలన కలుగు అనర్ధముల గురించి అందరికీ తెలియజేశారు.ప్రపంచ జనాభా ప్రస్తుతం 810కోట్లు ఉన్నదని తెలియజేశారు. ప్రపంచంలో అతి ఎక్కువ జనాభా గల దేశం భారతదేశం అని సుమారు 144కోట్ల మంది ఉన్నారని తెలిపారు. మొట్టమొదటిగా 1990 జూలై 11న ఈ ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు.అప్పటి నుండి ఇప్పటిదాకా ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నారు.ఇందులో వైద్యసిబ్బంది మరియు ఆశాలు పాల్గొన్నారు.అలాగే వైద్యులు లహరి,సర్తాజ్ పాల్గొన్నారు. గంగవరం వైద్యులు కేజీబీవీ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన నిర్వహించారు.

## వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు.

-ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**పెన్ పవర్ - శ్రీకాళహస్తి:జూలై 11:**

ప్రభుత్వ వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం వసతి గృహాల అధికారులు గురువారం ఊరందూరులో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష వస్త్రంతో సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా శుభాకాంక్షలు తెలియచేశారు. వసతి గృహాల సమస్యలపై ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధికారులతో చర్చించారు. శ్రీకాళహస్తిలో వసతి నిర్వహణపై విమర్శలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో గల సమీకృత వసతి గృహం తాను ఇటీవల పరిశీలించానని. అక్కడ వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించానన్నారు. ఈ వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి ఒక పరిశ్రమ నిర్వాహకులతో చర్చించానన్నారు. కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో వారు వసతి గృహంలో వసతులు కల్పించడానికి ముందుకు వచ్చారన్నారు. ఈ పనులు త్వరలోనే పూర్తి చేస్తారన్నారు. ఇక శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను కూడా సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు పరిశ్రమల వారితో చర్చిస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తన లక్ష్యమన్నారు. ప్రశాంత, అహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు చదువుకోవాలన్నారు. వార్డెన్లు కూడా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి సహకరించాలన్నారు. వసతి గృహాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. వసతి గృహాల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలని ఆయన సూచించారు. వసతి గృహాల భవనాలకు ఏవైనా మరమ్మతులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అందరం కలసి వసతి గృహాలను కార్పోరేట్ స్థాయిలో మారుద్దామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిసిన వారిలో వార్డెన్లు రామయ్య, కిరణ్ తదితరులు ఉన్నారు.

## వడ్డెర సమస్యల పై జిల్లా స్థాయిలో పయనిద్దాం రండి -జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు



**బండి ఆత్మకూరు, పెన్ పవర్, జూలై 11:**నంద్యాల వడ్డెర సంఘం కార్యాలయంలో గురువారం నాడు 11:30 గంటలకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఏపీ వడ్డెర సంఘం కార్యదర్శి చెల్లా వెంకటేష్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో ఈ కార్యక్రమానికి అఖిల భారత వడ్డెర సామాజిక సంఘం జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు ఆయనతో పాటు జిల్లా నాయకుడు వైయస్ నాగేంద్ర సంపంగి శివ భాస్కర్ సంపంగి జమ్ములయ్య చక్రపాణి శంకర్ పాల్గొన్నారు. శిల్పి సుబ్బరాయుడు విలేకరుల సమావేశంలో నంద్యాలలోని వడ్డెర సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా కూడా వడ్డెర్ల జీవితాలు మారడం లేదని అన్నారు. 50 సంవత్సరాలు అయినా కూడా సొసైటీలు ఏర్పాటు చేసి వెలుగులోకి రావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సొసైటీలకు కలిగించే వారు కేంద్రంలోని రాష్ట్రంలోనూ వడ్డెర్ల కోసం ప్రత్యేకంగా జివోల ప్రకారం గాను మా డిమాండ్ నెరవేర్చుకోవాలని తెలియజేస్తున్నాము. ప్రతి ముఖ్యమంత్రులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజుకు కూడా గ్రామస్థాయి నుండి, జాతీయస్థాయి వరకు ఐకమత్యంతో వడ్డెరలంతా టిడిపికి జనసేన పార్టీకి బిజెపికి వడ్డెర సంఘం తరఫున మద్దతు పలకడంతో మనకు ఈరోజు రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ అనుకూలంగా ప్రభుత్వాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి జనసేన పార్టీ డిప్యూటీ సీఎం గారికి మేము కూడా సహకరిస్తాము. అందుకు మీరు ఐకమత్యంగా ఉండి కేంద్రంలోనూ రాష్ట్రంలోని జీవోలను రిలీజ్ చేసి బాధ్యత ఉంటుందని పార్టీ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా గాని ప్రతి గ్రామంలో సొసైటీ ఏర్పాటు చేసుకున్న వారికి వడ్డెర ఫెడరేషన్ తరఫున ఒక సొసైటీ కి 40 లక్షల రూపాయలు కేటాయించాలని సబ్సిడీ 20 లక్షలు రూపాయలు రెండు డిమాండు మైనింగ్ రిజర్వేషన్లలో ఒక్కొక్క సొసైటీ కి 40 శాతం రిజర్వేషన్ కలిగించాలని డిమాండ్ చేశారు.సమాచారాన్ని పెన్ పవర్ ప్రతినిధికి అందించడమైనది.

## భార్య ఆషాఢమాసంలో పుట్టింటికి వెళ్ళిందని భర్త ఆత్మహత్య!






**పలమనేరు జూలై 11,(పెన్ పవర్):**భార్య ఆషాడమాసంలో పుట్టింటికి వెళ్లిందని భర్త జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

పలమనేరు మండల పరిధిలోని పెంగరగుంట గ్రామసమీపం అటవీ ప్రాంతంలో ఓతైలం చెట్టుకు వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే మండలంలోని టి.వడ్డూరు గ్రామానికి చెందిన శంకర్ కుమారుడు ఉదయ్ కిరణ్ (22) గత ఆరు నెలల క్రితం ఇతనికి వివాహం అయింది. ఈనేపథ్యంలో ఆషాడ మాసం ప్రస్తుతం రావడంతో అతని భార్య పుట్టింటికి వెళ్లడం జరిగింది.దీంతో మనస్థాపానికి గురైన ఉదయ్ కిరణ్ పెంగరగుంట గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓతైలం చెట్టుకు ఉరివేసుకొని గత నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే గురువారం పశువుల కాపర్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృద్దేహాన్ని పరిశీలించి, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరద ముంపున ఎదుర్కొనేలా అధికారులు సన్నద్ధంగా ఉండాలి.



**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 11:** ధవలేశ్వరం ఆనకట్ట వద్ద దిగువకు విడుదల చేస్తున్న క్యూసెక్కుల వరదనీటి ప్రవాహ%శీ% ప్రకారం కోనసీమ జిల్లాలో గోదావరి వరదల విపత్తులను సమర్ధవంతంగా ఎదు ర్కొనేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వరదలు విపత్తుల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికా రులతో వరదలను ఎదుర్కొనేం దుకు రూపొందించిన ముందస్తు కార్యాచరణ ప్రణాళికలపై సమీ క్షించారు. అదేవిధంగా 2022 ఏడాదిలో గోదావరి నదికి వచ్చిన వరదలను ఎదుర్కొనడంలో చేప ట్టిన సహాయ పునరావాస చర్యల పైన ఆయన క్షుణ్ణంగా సమీక్షించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రామాణిక ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం వరద హెచ్చరికలు కనుగుణంగా ఏ ఏ లంక గ్రామాలు ఆవాసాలు ముంపు బారిన పడతాయో ఆ ప్రకారం సహాయ పునరావాస కార్యక్రమాలకు నిర్వహణకు ఉపక్రమించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వారు ముంపు ప్రభావిత గ్రామాలలో వరద హెచ్చరికలు కనుగుణంగా పంచాయతీ సిబ్బంది ద్వారా టామ్ టామ్ వేయించి ముంపు బాధిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పారిశు ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. కొవ్వొత్తులు గ్యాస్ లైట్లు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్యలు గైకొనాలన్నారు ఈ సహాయక చర్యలు సులభతరంగా అమలు చేసేందుకు మ్యాపింగ్ ప్రక్రియ చేయాలని ఆదేశించారు.గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లు వర్షపాతం, గోదావరి నది వరద ప్రవాహం పై సింపుల్ ఫార్మేట్ లో రోజువారి వివరాలు నింపి సిపిఓ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారికి నివేదిక సమర్పిం చాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్ర విపత్తుల నిర్వహణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల విపత్తు హెచ్చరికలు ముందస్తు సూచనలను కూడా సిపిఓ పరిగణనలోకి తీసుకుని అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యశాఖ గజ ఈతగాళ్లను సహాయక చర్యల కొరకు మోటార్ మేకనైజ్డ్ బోట్లను ఆయిల్ ఇంజన్ బోట్లను సిద్ధం చేయాలన్నారు. పెరిసు ఫంట్స్ ఆపరేషన్ సేఫ్టీ మెజర్మెంట్స్ ప్రకారం నిర్వహించా లన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు వరద గ్రామాలలో మరియు పునరావస కేంద్రాల వద్ద శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని ముందస్తు చర్యల్లో భాగంగా ముంపు గ్రామా లలో మంచానికే పరిమిత మైన వ్యాధిగ్రస్తులు, గర్భిణీల ప్రసవ తేదీలను బట్టి ముందస్తుగా సమీప ఆరోగ్య కేంద్రాల కు తరలించాలన్నారు. అన్ని రకాల ఔషధాలు ముందు గా సిద్ధం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రాలలో విద్యుత్తుకు ప్రత్యేకమైన జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు కొరకు వాహనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా నీటి యజమాన్య సంస్థ స్వచ్ఛందంగా మానవ వనరులను సహాయక సేవల కొరకు నియమించాలన్నారు పశుసంవర్ధక శాఖ లంక గ్రామాలలో పశువులను సమీప మెట్ట ప్రాంతా లకు తరలించి పశుగ్రాసం దానాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందిస్తూ అదేవిధంగా టేక్ హోమ్ రేషన్ కూడా సరఫరా చేయాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కమ్యూనిటీ మేనేజ్మెంట్ ప్లాన్ తో అవగాహన కార్యక్రమాలు గ్రామ సమాఖ్య ద్వారా నిర్వహించి అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు వంటావార్పు విషయంలో సహకారం అందించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ముంపు గ్రామాలలో సురక్షిత త్రాగునీరు ట్యాంకర్లు క్యాన్లు ప్యాకెట్లు ద్వారా అందించాలని సూచించారు సామాజిక రక్షిత త్రాగునీటి స్కీముల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముంపు గ్రామాలలో పాఠశాలలకు వరద ఉన్న సమయంలో సెలవులు ప్రకటించాలని సూచించారు జిల్లా పౌరసరఫరాల అధికారులు ముంపు ప్రభావిత గ్రామాలలో ఉన్న 94 చౌక్ ధరల దుకాణాలలో నిత్యావసరాలు ఎక్కువ మోతాదులో నిలువ చేయాలని ఆదేశించారు. రహదా రులు భవనాల శాఖ పవర్ రంపాలు జెసిబి లు రాడ్ల క్లియరెన్స్ కొరకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ గ్రామాలలో విలేజ్ కల్వర్టులు పవర్ కట్టర్స్ జెసిబి లు సిద్ధం చేసుకుని పునరా వాస కార్యక్రమాలు చేపట్టాలన్నారు వరదలు అనంతరం రోడ్ల రిపేర్లు చేపట్టాలన్నారు అగ్నిమాపక విపత్తుల స్పందన విభాగం సహా యక చర్యల నిమిత్తం ఆస్కా లైట్లు మెన్ మెటీరియల్ ను సమకూర్చుకోవాలన్నారు. జల వనరుల శాఖ ఇంజనీర్లు ఏటిగట్లు బలహీ నంగా ఉన్నచోట పథకాలకు రక్షణ చర్యల కొరకు ఇసుక బస్తాలు తదితర సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు ఏపీ ట్రాన్స్కో వారు విద్యుత్ పునరుద్ధరణ కొరకు మెటీ రియల్ మానవ వనరులుసిద్ధం చేసుకోవాలన్నారు. గోదావరి వరదలు విపత్తుల సహాయక చర్యల కొరకు జిల్లా ప్రధాన కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ 08856-293104 ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు వరదలు వర్షపాతం హెచ్చరికలు కనుగుణంగా ఆయా స్థాయిలలో సహాయక చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు ఎస్ సుధాసాగర్, జి కేశవర్ధన రెడ్డి, జెవివి సత్యనారాయణ, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 11:**నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకే నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు.
గురువారం శ్రీ కాళహస్తి పట్టణంలోని జయరాంరావ్ విధి నందు ఉన్న అయ్యప్ప జనరల్ స్టోర్ నందు ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను ప్రభుత్వం నిర్దేశించిన ధర కేజీ పచ్చి బియ్యం రూ.48, స్టీమ్డ్ బియ్యం రూ.49 మరియు కందిపప్పు రూ.160కు పంపిణీని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.200లు అమ్ముతున్నారన్నారు. ఈ ధరల పెరుగుదల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు నిత్యావసర వస్తువులు కొనలేక, ఏమి తినలేక పస్తులు ఉండే పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్టాల్ ను ఏర్పాటు చేసి నాణ్యమైన దేశావాళి కందిపప్పు కేజీ రూ.160 లకు, నాణ్యమైన పచ్చి బియ్యం కేజీ రూ.48, స్టీమ్డ్ బియ్యం కేజీ రూ.49లకు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో గురువారం నిత్యవసర వస్తువుల స్టాళ్లను ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేల ద్వారా ప్రారంభోత్సవం చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు.
రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, పట్టణ తెదేపా అధ్యక్షుడు జి. విజయకుమార్,రావిళ్ల మునిరాజ నాయుడు, అయ్యప్ప జనరల్ స్టోర్ నిర్వాహకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలమల్లన్న సేవలో రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి





**శ్రీశైలం, పెన్ పవర్, జులై 11:** శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను గురువారం రాజమండ్రి తెలుగుదేశం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కుటుంబానికి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి కుటుంబ సమేతంగా శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని విశేషపూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అర్చకులు వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి శ్రీస్వామివారి శేషవస్త్రం, చిత్రపట జ్ఞాపిక, లడ్డుప్రసాదాలతో సత్కరించారు.

## శ్రీశైలంలో పేకాటరాయుళ్లపై మెరుపు దాడి

**శ్రీశైలం,పెన్ పవర్, జులై 11:**శ్రీశైలంలోని గణేష్ సదన్ వెనుక వైపు గల అడవిలో కొంతమంది పేకాట ఆడుతున్నట్టు పక్కా సమాచారం రావడంతో గురువారం శ్రీశైలం సీఐ ప్రసాద్ రావు తన బృందంతో మెరుపు దాడి చేసి వారిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. 20మంది నుంచి లక్ష ఇరవై ఒక్క వెయ్యి నగదు, ఎనిమిది ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనపరుచుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలియజేశారు.

## ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?- జేసీ రాహుల్ కుమార్ రెడ్డి.





**పెన్ పవర్, నంద్యాల, జులై 11:**నంద్యాల రైతు బజార్ పక్కన ఉన్న స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్ ను తొలగించడంపై మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జేసీ రాహుల్ కుమార్ రెడ్డి. ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురి అవుతుంటే మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారు? ఎవరు ఆ పార్క్ గోడ పడగొట్టింది? తెలుసుకోవాలని కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు జేసీ రాహుల్ కుమార్ రెడ్డి. పొంతనలేని సమాధానం ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. కోర్టులో వివాధంలో ఉంటే పార్క్ స్థలంలోకి ఎవరు అనుమతి ఇచ్చారు స్టేటస్కో అంటే యధాతధంగా ఉండాలి... వెంటనే ఆ స్థలాన్ని ఖాళీ చేయించండి అని అన్నారు జేసి.

## పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకు నిత్యవసర సరుకులు పంపిణీ.





**పెన్ పవర్, శ్రీకాళహస్తిబీజూలై 11.**పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి అయ్యప్ప జనరల్ స్టోర్ నందు గిట్టుబాటు ధరలలో ప్రజలకు నిత్యవసర సరుకులు గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు, నాణ్యమైన కేజీ బియ్యం 45 రూపాయలకు కందిపప్పు కేజీ 160 రూపాయలకు అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
గత ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ఒక నెల రోజుల్లోనే ప్రజల సమస్యల పరిష్కారానికి సూపర్ సిక్స్ పథకాలతో ప్రజా రంజక పరిపాలన చేస్తున్నారని అన్నారు , ప్రజల వద్ద మన్ననలు పొందుతూ,ప్రజలపై విపరీతంగా ఉన్న నిత్యవసర సరుకుల భారాన్ని తగ్గించే విధంగా నేడు నిత్యవసర సరుకులను బియ్యం కందిపప్పును పౌర సరఫరా శాఖ ద్వారా అందుబాటులో తీసుకొని వచ్చి 60 రూపాయల అమ్ముతున్న నాణ్యమైన బియ్యాన్ని 45 రూపాయలు, 200 రూపాయలు అమ్ముతున్న కందిపప్పుని 160 రూపాయలకు ప్రజలకు అందుబాటులో తీసుకొని రావడం హర్షించదగ్గ విషయమని ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు, ఈ నాణ్యమైన సరుకులలో ఎటువంటి లోపం ఉన్న సంబంధిత అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేస్తే ఆ షాపు లైసెన్స్ క్యాన్సిల్ చేసే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు, ఆగస్టు 15 నాటికి అన్న క్యాంటీన్ అందుబాటులో తీసుకుని వచ్చి ప్రజలకు రెండు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించే విధంగా కార్యచరణ చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి

- పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు స్పష్టం




**పలమనేరు జూలై 11,(పెన్ పవర్):**ద్విచక్రవాహనాలను నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ను ధరించి వాహనాలను నడపాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పగడాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు.ఈ మేరకు పలమనేరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప,లక్ష్మీపతి, ఎల్.భాస్కర్,కృష్ణమూర్తి లతోపాటు మరికొందరు న్యాయవాదులు కలసి బసవన్నకట్టవీధి నుండి న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా ర్యాలీలు చేపట్టి హెల్మెట్లు ధరించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ..ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించాలన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఎంతోమంది హెల్మెట్లు ధరించకపోవడంతో తలకు గాయాలై మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్నా యన్నారు.దీంతో ఆ కుటుంబంలోని పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే ఆకుటుంబం మొత్తం నడివీధిన పడే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఆర్థికంగా ఎదిగేందుకు ఎలాంటి అవకాశం ఉండదన్నారు.
కావున ప్రతిఒక్కరూ దిక్రవాహనాలను నడిపేటప్పుడు ముందుగా కుటుంబ సభ్యులను గుర్తించుకొని హెల్మెట్ ధరించి నడపాలని దిచక్రవాహనదారులకు వారు హితవుపలికారు.

## సగర సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు






**పెన్ పవర్, నంద్యాల,జులై 11:**పాములపాడు మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో గురువారం నంద్యాల జిల్లా సగర సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ఇమ్మడి అపర్ణ మాట్లాడుతూ సగర సేవా సంఘం స్థాపించిన తొలి వారంలోనే ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. కృష్ణానగర్ గ్రామంలో కూడా ఇదే తొలి మెడికల్ క్యాంప్ అని తెలిపారు. మెడికల్ క్యాంపుకు సహకరించిన సగర వైద్య విభాగ కార్యదర్శి ఉప్పరి వెంకటేశ్వర్లుకు, రమేష్ బాబుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సగర కుల గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, ఆవులయ్య, జయకృష్ణ, రమణ, తిరుపాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 100 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశామని డాక్టర్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని జయప్రదం చేసినందుకు ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు



**శ్రీశైలం, పెన్ పవర్, జులై 11 :** శ్రీశైలం మహా క్షేత్రంలో లోక కళ్యాణం కోసం దేవస్థానం వారు గురువారం ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షంకింద నెలకొని ఉన్న దత్తాత్రేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రతి గురువారం ఈ కైకర్యాన్ని దేవస్థానం (సర్కారీసేవ)గా నిర్వహించబడుతుంది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా మహా గణపతి పూజ నిర్వహించిన తర్వాత దత్తాత్రేయ స్వామివారికి పంచామృత అభిషేకం విశేష పూజారికాలు నిర్వహించబడ్డాయి.

## ప్రపంచ జనాభాను తేల్చడానికి ఎవరినీ వదలకుండా లెక్కించండి






**పలమనేరు జూలై 11,(పెన్ పవర్):**ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎవరినీ వదలకండి అందరినీ లెక్కించండి అనే నినాదంతో నియోజకవర్గ పరిధిలోని గంగవరం మరియు పత్తికొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలలో వైద్యులు శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డిలు గురువారం సిబ్బంది అందరిచే ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారు. ఎక్కువ జనాభా వలన కలుగు అనర్థముల గురించి అందరికీ తెలియజేశారు.ప్రపంచ జనాభా ప్రస్తుతం 810కోట్లు ఉన్నదని తెలియజేశారు. ప్రపంచంలో అతి ఎక్కువ జనాభా గల దేశం భారతదేశం అని సుమారు 144కోట్ల మంది ఉన్నారని తెలిపారు. మొట్టమొదటిగా 1990 జూలై 11న ఈ ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు.అప్పటి నుండి ఇప్పటిదాకా ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నారు.ఇందులో వైద్యసిబ్బంది మరియు ఆశాలు పాల్గొన్నారు.అలాగే వైద్యులు లహరి,సర్తాజ్ పాల్గొన్నారు. గంగవరం వైద్యులు కేజీబీవీ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన నిర్వహించారు.